**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.09.2018.**

## <u>సబ్‌కలెక్టర్ ఉత్తర్వులు మరియు సీనియర్ సిటిజన్స్ చట్టాలను అనుసరించి చట్టపరిధిలో అజిత్‌సింగ్ నగర్ పోలీసుల చర్యలు</u>

అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తండ్రి మరియు కుమారుల ఆస్థి వివాదానికి సంబంధించి అజిత్‌సింగ్ నగర్ పోలీసులు అత్యుత్సాహంగా, నిర్ధయగా వ్యవహరించారని వస్తున్న పత్రికా కథనాలలో వాస్తవం లేదని తెలియజేస్తూ నిజానిజాలు మీద్వారా ప్రజలకు తెలియజేయగలని కోరుతున్నాము.

నట్టా బసవరావు అనే సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ & ప్రొటెక్షన్ ఆఫ్ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం తన కుమారుడు అయిన నట్టా చిన్నారావు తన స్వార్జిత ఇంట్లో ఉంటూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కావున తన కుమారుడిని ఇంట్లో నుండి కాళీ చేయించి తనకు ఇల్లు అప్పించవలసిందిగా విజయవాడ సబ్ కలెక్టర్ గారికి అర్జీ పెట్టుకోవడం జరిగింది. ఈ విషయంపై విచారణ జరిపి నట్టా చిన్నారావు ఉంటున్న ఇంటిని ఖాళీ చేయించి చర్యలు తీసుకోవలసిందిగా అజిత్‌సింగ్ నగర్ పోలీసులకు విజయవాడ సబ్ కలెక్టర్ గారు ఆదేశాలివ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇచ్చిన ఆదేశాల మేరకు అజిత్‌సింగ్ నగర్ పోలీసులు సబ్‌కలెక్టర్ గారు ఇచ్చిన ఉత్తర్వు కాపీని చిన్నారావుకు చూపించి, విషయం అతనికి తెలియజేసి సంబంధిత ఇంటిని ఖాళీ చేయించడం జరిగింది. అంతే తప్ప ఈ విషయంలో ఏమాత్రం అజిత్ సింగ్‌నగర్ పోలీసుల పోలీసుల అత్యుత్సాహం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము.

--xx--